జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

శనివారం | 8 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6

### నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు
# చేప పిల్లలను విడుదల చేయాలి....

- జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్.నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్

మిగతా 2 లో...

- ముంపు బాధిత విద్యార్థులకు అండగా ఆపద్బాంధవుడిగా నిలిచిన నేత
- నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ
- చిన్నారులతో సహపంక్తి భోజనం



### తుమ్మల యుగంధర్...
# మానవతా హస్తం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఇటీవల అకాల వర్షాల ప్రభావంతో జలగం నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ముంపునకు గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవనం నీటిలో మునిగిపోవడంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి స్కూల్ ను సురక్షిత ప్రాంతానికి మార్చమని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి గారు పాఠశాలను అరెంపులలోని మహమ్మదీయ కాలేజీ వద్దకు తరలించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానికుల మన్ననలు పొందింది. ఆ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరాన్ని కూడా గుర్తించారు. ఆ అవసరాన్ని తీర్చడానికి ముందుకు వచ్చినవారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు

మిగతా 2 లో...



# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులో తుమ్మల యుగంధర్

### ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** రానున్న రోజుల్లో ప్రభుత్వం నుంచి ఆయిల్ పామ్ సాగుకు మంచి ప్రోత్సాహం వస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగేందర్ అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆయిల్ పంప్ సాగుపై అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్ సి తుమ్మల యుగంధర్ రైతులను ఉద్దేశించి రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి ప్రోత్సాహం వస్తుందని రఘునాధ పాలెం మండలంలోని రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటను వేయాల్సిందిగా కోరారు గోద్రెజ్ కర్మాగారం అతి త్వరలో ప్రారంభమవుతుందని రఘునాథ పాలెం మండలం లోని రైతులందరికీ ఇదొక మంచి సువర్ణ అవకాశమని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోద్రెజ్ మేనేజర్ , మార్కెట్ యార్డ్ చైర్మన్, రైతు సంఘం నాయకులు, మండల నాయకులు రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఎక్కడ ఉన్నా.... నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యం.

- మాలోత్ రామ దాసు నాయక్.



**కారేపల్లి, నవంబర్ 7, ప్రజాజ్యోతి:** ఎక్కడ ఉన్నా నియోజకవర్గ యో గక్షే మాలే నాకు ముఖ్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజీగా ఉన్న వైరా నియోజకవర్గ రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిన్నాయి, తద్వారా ఎక్కడైతే పంట నష్టం జరిగిందో నియోజకవర్గ పరిధిలో ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వేయాలని వారిని ఫోన్లో ఆదేశించినారు. వెంటనే సంబంధిత రైతులకు పంట నష్ట పరిహారాన్ని అందించే విధంగా చేయాలని అధికారులకు సూచించినారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు ఎప్పుడు అధైర్య పడద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. దానికి కూడా పకృతి వైపరీత్యాల

మిగతా 2 లో...

# నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రాగమయి

- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి, నవంబర్ 7 (ప్రజాజ్యోతి)** : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో భాగంగా కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపు కోసం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ దంపతులు వెంగళరావు నగర్ లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు కాంగ్రెస్ బ్రోచర్ను చూపిస్తూ, అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ, ముమ్మర ప్రచారం చేశారు. ప్రతి ఇంటి గోడల పైన నవీన్ యాదవ్ పోస్టర్ అంటించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే అభివృద్ధి జోరుగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తక్కువ కాలంలోనే నిరుపేదల అభివృద్ధి ఎంతగానో వృద్ధి చెందింది అని, లోకల్ నాయకుడు,మంచి పేరున్న వ్యక్తి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో హస్తం గుర్తుపై ఓటు వేసి, ఈనెల 11 జరిగే ఎన్నికల్లో

మిగతా 2 లో...

## నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి... )

మంచి మెజారిటీ ఇవ్వాలని ప్రతి ఒక్కరిని వేడుకొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరితో కలిసి, ఆటలాడి, పాటలు పాడి, డాన్సులు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి వివరించారు. సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నుకున్న ఎమ్మెల్యే రాగమయి కోసం అందరూ ఎంత కష్టపడి మంచి మెజారిటీ ఇచ్చినారో, అదేవిధంగా ఎమ్మెల్యే దంపతులు ఇంటికి తాళం వేసి నవీన్ యాదవ్ కోసం సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు ఆ దంపతులు ముమ్మరంగా ప్రచారం అందించి ఆయన గెలుపు కోసం మంచి మెజారిటీ రావాలని వేడుకున్నారు. వారి ప్రచారం చూసిన జూబ్లీహిల్స్ ప్రజలు ఎంతగానో అభినందిస్తూ, కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుపై ఓటు వేసి మంచి మెజారిటీ ఇస్తామని హామీలు ఇస్తుంటే ఎంతో ఆనందకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలి....



(మొదటి పేజీ తరువాయి... )

డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను పరిశీలించారు. అనంతరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల సజావుగా జరగాలని అన్నారు. ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో 28 వేల 800 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉన్నదని, రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను శుక్రవారం నల్ల చెరువులో విడుదల చేయడం జరిగిందని, అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 38 చెరువులలో 9.5 లక్షల చేప పిల్లలు నెలాఖరు లోపు విడతల వారీగా విడుదల చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కె. రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ మండల ఇంచార్జ్ లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ ఉన్నా నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యం.

(మొదటి పేజీ తరువాయి... )

వల్ల ఇటీవల వచ్చిన భారీ తుఫానులకు పంట నష్టం జరిగింది. నష్టపోయిన రైతులు అధైర్య పడకండి మీ పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందిస్తామని ఈ సందర్భంగా రైతులకు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుమ్మల యుగంధర్ మానవతా హస్తం




(మొదటి పేజీ తరువాయి... )

డాక్టర్ తుమ్మల యుగంధర్. తుమ్మల యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం డాక్టర్ తుమ్మల యుగంధర్ వరదల కారణంగా నష్టపోయిన విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో నోట్ బుక్స్ అందజేశారు. ఆయన ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం యుగంధర్ గారిని పాఠశాలకు ఆహ్వానించింది. శుక్రవారం ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులను స్వయంగా పలకరించారు. తుమ్మల యువసేన తరపున 250 స్కూల్ బ్యాగ్స్ ను విద్యార్థులకు అందజేశారు. ఒక్కొక్కరితో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాల పెంపుకు సూచనలు చేశారు. పాఠశాల వాతావరణంలో ఉత్సాహం నింపుతూ యుగంధర్ మాటలు పిల్లల్లో కొత్త ఆశను నింపాయి. సేవే ధర్మమని ఆయన ప్రవర్తనతో చూపించారు.మాటల్లో కాదు, మానవత్వంలో మమకారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన యుగంధర్ గారు పిల్లలకు మానవత్వ పాఠం నేర్పారు.భోజన సమయంలో పిల్లలతో ముచ్చటిస్తూ వారి కలలను తెలుసుకున్నారు. "మీరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలి.అని ప్రోత్సాహపరిచారు. ఆయన సాన్నిహిత్యం చూసి పిల్లలు ఆనందంతో కళకళలాడారు.ఉపాధ్యాయులు,యాజమాన్యం ఆయన వినమ్రతను ప్రశంసించారు.స్థానికులు కూడా ఆయన సానుభూతి దృష్టిని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని యుగంధర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమైంది.చదువు మీకు ఆయుధం భవిష్యత్తు మీ చేతుల్లోనే విద్యార్థులతో మాట్లాడుతూ యుగంధర్ గారు "మీకు ఏం కావాలన్నా, నా సహాయం మీతో ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలి" అని పిలుపునిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపాయి. విద్యే మన జీవితానికి పునాది, మీరు చదువులో రాణించాలి అని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఆయన సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలు కూడా ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. యుగంధర్ సందర్శన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పాఠశాల ఆనంద వాతావరణంలో మార్మోగింది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం.

- **ఆవుల అశోక్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.**




**కారేపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి తొడితలగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం మాదారం గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ మాదారంలో గుమ్మడి సందీప్, తొడితల గూడెంలో మట్టయ్యలు మాస్ లైన్ జెండాలను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ మాట్లాడుతూ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏండ్ల భారత కమ్యూనిష్టు విప్లవోద్యమంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, విక్రమ్, సత్యనారాయణ సింగ్, రాయల చంద్రశేఖర్, రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, పైలవాసు దేవరావు, ధర్మన్న, దొరన్న,మాధవన్న, ఎల్లన్న, కాచనపల్లి అమరవీరులు మురళి, పగడాల వెంకన్న,బాటన్నా, లింగన్న, వేములపల్లి కిరణ్, తుమ్మలపల్లి హనుమంతరావు, బిక్కుమియా, దండి యాదన్న, పాయం లక్ష్మీనారాయణ, స్వర్ణపాక లక్ష్మీనరసి, కరపాటి పొట్టన్న ఇలా ఎందరో ఈ పేదప్రజల కోసం తమ జీవితాలను ధారపోశారన్నారు.దేశంలో ప్రజాతంత్ర, సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారు. దేశంలో వర్గ పీడన, దోపిడీ కులవ్యవస్థ, మతాలు, మూఢనమ్మకాలు, సాంఘిక, రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని, మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి మెరుగైన ప్రజాస్వామిక సమాజం రావాలని, సోషలిస్టు సమాజం స్థాపించాలనే ఆశయాన్ని వారెంచుకున్నారు. ఆ ఆశయం వెలుగులో వారు యావత్ జీవితాన్ని సమాజ మార్పు కోసం వెచ్చించారు. అరుణ పతాకాన్ని సమర పతాకంగా నిలబెట్టారు. ప్రజలను ఉద్యమశీలురుగా తీర్చిదిద్దారని అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు వేములపల్లి వీరన్న, కొయ్యల శ్రీనివాస్, బిక్కసాని భాస్కర్, అంబటి వెంకటేశ్వర్లు, శ్రీను, రంగ్య, కనకరాజు, సోనీ, జోగ నాగేశ్వరరావు, ఎర్రయ్య,ప్రసాద్, రాము, కృష్ణ,కోటేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం జన్మదిన వేడుకలు జయప్రదం చేయండి

- **ఎమ్మెల్యే రాగమయి**



**సత్తుపల్లి నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేయుచున్నాము, కాబట్టి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఉదయం 09:30 నిమిషాలకు భారీ కేక్ కటింగ్ చేయుచున్నాము కాబట్టి, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.

## దళితుల స్మశానవాటిక పక్కన ఐటిఐ కళాశాలా? – ప్రజల్లో ఆందోళన



**తిరుమ లాయ పాలెం, నవంబర్ 7, ప్రజా జ్యోతి :** తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో హైవే రోడ్డు పక్కన ఉన్న సర్వే నంబర్ 254లోని ఖాళీ స్థలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తుండగా, ఊరు చివర దళితుల స్మశానవాటిక పక్కన నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్మశానవాటికకు పక్కనే ఉన్న ప్రదేశంలో విద్యాసంస్థను ఏర్పాటు చేయడం సముచితం కాదని, కళాశాలకు వచ్చే విద్యార్థులు, సిబ్బందికి అసౌకర్యం కలుగుతుందని వారు తెలిపారు. ఈ విషయంలో బిఎస్పి పాలేరు నియోజకవర్గ నాయకుడు ఎన్నబోయిన రమేష్, బిఎస్పి నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము పూలే, సిపిఎం మండల నాయకుడు కొలిచలం స్వామి తదితరులు ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. విద్యాసంస్థల కోసం ప్రత్యామ్నాయ ప్రదేశాలను పరిశీలించి ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# తడిసిన పంటలను షరతులు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చెయ్యాలి

- 13న ఖమ్మం కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయండి
- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్
- సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి అఖిలభారత రైతుకూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి



**తిరుమలాయపాలెం, నవంబర్ 7, ప్రజాజ్యోతి :** తడిసిన పంటలను కొనుగోలు చెయ్యాలని పత్తి, వరి మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో పాలేరు డివిజన్ స్థాయి కార్యకర్తల జనరల్ బాడీలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు ఎటువంటి షరతులు లేకుండా అన్ని రకాల పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులను సర్వేలు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న అఖిల భారత రైతుకూలి సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఆఫీస్ ముందు వేలాదిమందితో ధర్నా కార్యక్రమం చేస్తున్నామని వారు అన్నారు ఈ ధర్నాతోనైనా ప్రభుత్వం దిగివచ్చి రైతాంగాన్ని ఆదుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, జిల్లా నాయకులు శీలం సుదర్శన్, సురేష్, గొర్రెపాటి వీరస్వామి, అచ్చా ఉప్పలయ్య, పి నాగయ్య, నరసింహ, నాగరాజు, రామస్వామి, శ్రీకాంత్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ముత్యాలమ్మ గుడి స్థలాన్ని కాపాడాలి

- అదే స్థలంలో కొత్త గుడి నిర్మాణం చేయాలి : కెవిపిఎస్ డిమాండ్



**తిరుమలాయపాలెం, నవంబర్ 07, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత 50 సంవత్సరాలుగా దళితులు పాత ముత్యాలమ్మ గుడిని పూజిస్తూ ఆరాధిస్తున్నారు. అయితే అట్టి స్థలాన్ని ప్రభుత్వం ఫెన్సింగ్ వేసి స్వాధీన పరుచుకోవడానికి ప్రయత్నించడం పట్ల కెవిపిఎస్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా దళితుల ఆరాధన స్థలంగా ఉన్న గుడి కబ్జాకు గురవుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. అందువల్ల పాత స్థలంలోనే స్థలాన్ని కేటాయించి కొత్త గుడి నిర్మాణం చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల మనో గౌరవాన్ని కించపరిస్తే ఊరుకోమని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ హెచ్చరించారు. గుడి స్థలాన్ని కెవిపిఎస్ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను, కొలికపొంగు వెంకటనారాయణ, ఏపూరి వరదయ్య, రాఘవులు, కొమ్ము వెంకన్న, బుచ్చి రాములు, రాము, వీరన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజా యుద్ధం కొనసాగుదాం.

- ఆవు నూరి మదన్న, గౌని ఐలన్న.



**కారేపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ ఒకటి నుండి తొమ్మిది వరకు అమరవీరుల సంతాప సభల పిలుపులో భాగంగా గురువారం రాత్రి సింగరేణి మండలం మాదారం గ్రామంలో అమరులైన కామ్రేడ్ షేక్ బిక్కుమీయా, తుమ్మలపల్లి హనుమంతరావు ల సంతాప సభ మండల నాయకులు కామ్రేడ్ కుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముందుగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి పార్టీ సీనియర్ నాయకులు నాగయ్య పార్టీ స్తూపం వద్ద జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆవునూరి మదన్న, గౌని ఐలన్నలు మాట్లాడుతూ భారత విప్లవోద్యమ చరిత్రలో భూమికోసం, భుక్తి కోసం అసమానతలు లేని దోపిడీ పీడనలు లేని సమ సమాజ స్థాపన కోసం ఈ దేశ విముక్తి కోసం సాయుధ పోరాటమే ఏకైక మార్గమని నాటి తెలంగాణ సాయుధ పోరాటం శ్రీకాకుళం నక్సల్బరిఅమరులు కామ్రేడ్ సంద్ర పుల్లారెడ్డి స్థాపించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో నాటినుండి నేటి వరకు కోటన్న, బాటన్న, దొరన్న, రవన్న, ఎల్లన్న, లింగన్న,కాచన పెల్లి అమరవీరులు దాదాపు 15వేల మంది వీరులు, వీర వనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా ప్రజల కోసం అర్పించినారని, అనేక నిర్బంధాలను దాడులను ఎన్నొంటర్లను ఎదుర్కొని వారి నాయకత్వంలో అనేక విజయాలు సాధిస్తూ దాదాపు పది లక్షల ఎకరాల పోడు భూములను నరికించి భూమిలేని ఆదివాసి గిరిజన, గిరిజనే తర పేద ప్రజలకు పంచిపెట్టి వాటికి పట్టా హక్కు సాధించుకోవడం జరిగిందని, అలాగే విద్యార్థి యువజన మహిళ కార్మిక రైతాంగ హక్కులకై అనేక పోరాటాలు కొనసాగిస్తుందని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ పీసా చట్టం, అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తూ నూతన అటవీ హక్కుల చట్టం నియమావళి పేరుతో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకువచ్చి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసిందని, ప్రభుత్వ రంగ పరిశ్రమలైన రైల్వేలు, విమానయానం, ఓడరేవులు, సింగరేణి, విశాఖ స్టీల్ ప్లాంట్,ఎల్ఐసి, బ్యాంకులులాంటి సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ఆధాని, అంబానీ కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి అమ్మి వేసిందని రైతాంగాన్ని నిర్వీర్యం చేసి, కార్మికులను బజారున పడవేసారన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు, రైతులు కూలీలు, కార్మికులు, ప్రజాస్వామికవాదులు పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి వై.ప్రకాష్,కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,వై. జానకి, బి వీరు, గద్ద వెంకన్న, కావేటి నాగేశ్వరరావు, నరేష్, సురేష్, సతీష్, ఎర్రయ్య, శివయ్య గురవయ్య గోవిందు అంజి అలం చంద్రయ్య, బైరు మల్ల లక్ష్మయ్య, తావూరియా, నాగయ్య, నరసింహారావు, విష్ణు, నారాయణ, జితేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

- త్రివేణిలో ప్రత్యేక కార్యక్రమాలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం త్రివేణిలో విద్యార్థుల చేత గ్రౌండ్లో వందేమాతరం గీతాల పన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా త్రివేణి విద్యార్థులకు వందేమాతరముకు సంబంధించి విద్యార్థులు,ఉపాధ్యాయులు పాటలు పాడారు.విద్యార్థులు మ్యూజికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో వందేమాతరం ఆలపించి, నృత్యాలు చేసి అలరించారు. విద్యార్థులతో 150 నెంబర్ ఫార్మేషన్, ఎన్సిసి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి క్లాసులో విద్యార్థులు వందేమాతరం ఆలపిస్తూ దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం. 'అమ్మ' అన్న పిలుపులోని ఆప్యాయత, ప్రేమ, భక్తి కలగలసిన ఈ సంక్షిప్త కావ్యం కేవలం ఒక పాట కాదు.అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి. ఆధ్యాత్మికవేత్తలు దీన్ని 'సాక్షాత్తు ఋషి వాక్కు'గా విశ్లేషిస్తే, ఉద్యమకారులు దీన్ని "పోరాట స్ఫూర్తికేంద్రం గా పరిగణించారు.దేశమాతకు అంకితమైన ఆ సమర నినాదానికి నేటికి 150 ఏళ్లు పూర్తయ్యాయి అని తెలియజేశారు.తీసుకుని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులనూ సమరయోధులుగా మార్చింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐక్యతాస్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం..

- విజ్ఞాన్ విజన్ పాఠశాల అకాడమిక్ డీన్ అజహరుద్దీన్





**పాలేరు ఆర్సీ నవంబర్ 7 ప్రజాజ్యోతి:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయులలో ఐక్యత, పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని విజ్ఞాన్ విజన్ పాఠశాల అకాడమిక్ డీన్ మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. శుక్రవారం వందేమాతరం గీతం రచించి నూటయాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా అజహరుద్దీన్ మాట్లాడుతూజాతీయగీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న ఈ అద్భుతమైన గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతానికి సంబంధించిన ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయగీతం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. 1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినం సందర్భంగా ఈ గీతాన్ని రచించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గీతం వెలుగు చూసిందని, ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా సమాన గౌరవం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలో నేడు విద్యుత్ అంతరాయం ఉదయం 09:00గం నుండి 12:00 వరకు, 33/11 KV పెద్ద తండా సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి జలగం నగర్, ఫీడర్ లో మయింటెన్స్ కలదు. కావున బిషప్ హౌస్ ఏరియా, సాయి ప్రభాతనగర్, నాయుడు పేట, లుంబినివనం, అభయ టౌన్షిప్, కేబీఆర్ నగర్ , పంచాయితీలా పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటుంది. కావున గృహ వినియోగదారుల , వ్యాపార వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ ఏ ఈ ప్రభాకర్ పేపర్ ప్రకటనలో తెలిపారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన మేడేపల్లి నాగభూషణం దశదిన కార్యక్రమానికి ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గుత్తా. వెంకటేశ్వర్లు, శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా చిమ్మపూడి గ్రామంలో సమాజ సేవ చేస్తూ ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీలు బియ్యాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, గుండ్ల ముత్తయ్య ,సచ్చు వీరబాబు, నాగభూషణం, కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## చైన్ స్నాచర్ పై పీడీ యాక్ట్..

- **సత్తుపల్లి రూరల్ సిఐ.**



**కల్లూరు నవంబర్ 07 ప్రజా జ్యోతి** మహిళలను లక్ష్యంగా చేసుకొని వరుస చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడుతున్న మూడు గణేష్ (29)పై పీడీ యాక్ట్ అమలు చేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నామవరం గ్రామం, చింతలపూడి మండలం ఏలూరు చెందిన మూడు గణేష్ పై ఆంధ్రప్రదేశ్ లో 13 కేసులు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి, కల్లూరు పోలీస్ స్టేషన్లలో 5 చైన్ స్నాచింగ్ చోరీలకు కేసులో నిందతుడి గా ఉన్నట్లు పేర్కొన్నారు. కరడు గట్టిన ఈ నిందుతుడు ఖమ్మం కు వచ్చి తమకు అనుకూలమైన ప్రాంతంలో రెక్కీ చేస్తారని, చోరీలు చేసిన తర్వాత ఈజీగా పారిపోయే రూట్లను వీళ్లు ఎంచుకుంటారని అన్నారు. ముఖ్యంగా ఇళ్లలో లేదా రోడ్లపై ఒంటరి మహిళలు మరియు వృద్ధులను లక్ష్యంగా చేసుకునిమంగళసూత్రాన్ని తెంపుకొని పారిపోతుంటారని వివరించారు. తద్వారా, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో ఏసీపీ రఘు పర్యవేక్షణ లో పీడీ యాక్ట్ అమలు చేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించినట్లు తెలిపారు.

# ప్రజాజ్యోతి పత్రిక జిల్లా స్థాయి సమావేశం






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజా జ్యోతి డైలీ దినపత్రిక సర్కులేషన్ జాబితాలో పెద్ద దినపత్రికగా చేరిన సందర్భంగా ఖమ్మం శ్రీ శ్రీ హోటల్లో పత్రికా బ్యూరో ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంకు పత్రిక సీఈవో బిక్షా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా బ్యూరో ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్సీలు,మండల రిపోర్టర్లు, బొకేతో హృదయపూర్వక ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఈవో బిక్ష రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ కొరకు ఉమ్మడి రాష్ట్రాల్లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రజా జ్యోతి పత్రికను ముందు వరుసలో, విజయ పథంలో నడిపించాలనే లక్ష్యంతో, ప్రతి జిల్లా బ్యూరోలను సమన్వయ పరిచే కార్యాచరణలో భాగంగా ఖమ్మం జిల్లా వచ్చినట్లు తెలిపారు. ప్రజా జ్యోతి ఎడిటర్ శ్రీనివాస రెడ్డి సారథ్యంలో మనమందరము విజయవంతంగా నడుస్తున్నామని,ప్రజా జ్యోతి దినపత్రిక పెద్ద జాబితాలో చేరినందుకు ఉమ్మడి రాష్ట్రాలలోని జిల్లా బ్యూరో లని కలిసి పత్రికను ఇంకా ముందుకి తీసుకుని వెళ్లాలని కోరారు.నూతన సంవత్సర క్యాలెండర్ విషయం గురించి మాట్లాడుతూ క్యాలెండర్ ని విజయవంతం చేసే బాధ్యతను తనకు అప్పగించినందున, ప్రతి ఒక్క జిల్లా,మండల విలేకరి నిబద్ధతతో నడుస్తూ ప్రణాళికాబద్ధంగా కలసి పత్రికను ముందుకు సాగనంపాలని కోరారు. ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జి ఏ శ్రీనివాస్ సారథ్యంలో విలేకరులు క్రమశిక్షణతో ఉన్నారని,అదే స్ఫూర్తితో క్యాలెండర్ ఆవిష్కరణ పనిని అందరూ విజయవంతం చేసి చూపించాలని ఆకాంక్షించారు. జిల్లా బ్యూరోకి మండలాల వారీగా ఇచ్చిన క్యాలెండర్ యాడ్ టార్గెట్ ఎంత ఇచ్చారో అంతా పూర్తి చేసి ఖమ్మం జిల్లాని మొదటి స్థానంలో ఉంచుతారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## ప్రజా పోరాటాలలో అనసూర్య కుటుంబం కీలక పాత్ర.


- **పోరాట ఫలితమే పోడు సాగు - సీపీఐ(ఎం).**



**కారేపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి :** ప్రజాపోరాటాలలో దారావత్ అనసూర్య కుటుంబం కీలక పాత్ర పోషిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావులు అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారం(గుడితండా)లో సీపీఐ(ఎం) శాఖ సభ్యులు, గిరిజన సంఘం నాయకులు ధరావత్ వశ్యానాయక్ సతీమణి అనసూర్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె సంస్మరణ సభ శుక్రవారం వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ మాణిక్యరం ప్రాంతంలో సీపీఐ(ఎం) నిర్వహించే అనేక ఉద్యమ పోరాటం దారావత్ వశ్య నాయక్, అతని సతీమణి అనసూర్యలు ముందుండేవారన్నారు. భర్త వశ్యానాయక్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడి పని చేయుటలో అనసూర్య సంపూర్ణ సహకారం అందిస్తూ ప్రోత్సహించేవారన్నారు. అనసూర్య మృతి ఆమె కుటుంబానికే కాక సీపీఐ(ఎం)కు తీరని లోటన్నారు. అంతకు ముందు అనసూర్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆమె కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కె.నరేంద్ర, నాయకులు కొండబోయిన ఉమావతి, కరపటి సీతారాములు. కల్తీ రామచంద్రయ్య, పోతర్ల నాగేశ్వరరావు, భూక్య రమేష్, చల్ల మల్లమ్మ, పాయం వరలక్ష్మి, సాగబోయి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ లు కరపటి సీతమ్మ, ధారావత్ కిషన్,భూక్య సైదా, భూక్య రంగారావు, డీసీసీబీ డైరెక్టర్ దారావత్ బద్దులాల్, కొత్తూరి రామారావు, బిఆర్ఎస్ యువజన నాయకులు ధారావత్ వికాస, దారావత్ వశ్యా నాయక్, కుమార్తె శ్రావణి, అల్లుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక రేటు పెంచడంతో...

# లబ్ధిదారులు ఆందోళన..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండల పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఇటుక బట్టీల యజమానులు ఇటుక ధరలను మూడింతలు పెంచడంతో, ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. లబ్ధిదారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ట్రాక్టర్ ఇటుకలకు రూ.18,000 వసూలు చేస్తూ, నాణ్యతలేని ఇటుకలు సరఫరా చేస్తున్నారని, సాధారణంగా ఒక ట్రాక్టర్ లో 2000 ఇటుకలు ఉండాల్సిన చోట 1800–1900 మాత్రమే అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుపేదల కోసం 5 లక్షల సహాయం అందిస్తుండగా, దానిని అడ్డంకిగా చూపిస్తూ ఇటుక యజమానులు రేట్లు పెంచడం అన్యాయం అని వారు పేర్కొన్నారు. “మేము ప్రభుత్వ సహాయంతో ఇళ్లు కట్టించుకుంటున్నాము. కానీ రేట్లు ఇలాగే పెరిగితే ఇళ్లు పూర్తి చేయడం అసాధ్యం అవుతుంది” అని లబ్ధిదారులు తెలిపారు. లబ్ధిదారులు ఈ సమస్యపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## మండా అనసూర్య పార్థివ దేహానికిని వాళులర్పించిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 47వ డివిజన్ స్థానిక నివాసితురాలు మండా అనసూర్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం వారి ఇంటి వద్ద మృతి చెందారు.సమాచారం అందుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి,పార్థివదేహం పై పుష్పగుచ్ఛముంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు దహన సంస్కరణల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆమె అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్ బాబా,రవీందర్,రెడ్డి,మహేష్,మధు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు.



**కారేపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం గిద్దెవారిగూడెంకు చెందిన సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్ భార్య డేగల ధనలక్ష్మికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముగ్గు పోసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయబడతాయని, ఈ విషయంలో ఎవరు అధైర్యపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద బోయిన ఉమాశంకర్, మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు, ఎండి హనీఫ్, డేగల వెంకన్న, బుజ్జి బాబు,గోసి వెంకట కృష్ణ, సీటు మల్లేష్, తెల్లగర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట ఎంపీవోగా బాధ్యతలు చేపట్టిన తల్లాడ వాసి రెడ్డెం రామ కోటా రెడ్డి..



**తల్లాడ, నవంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం రామకోటారెడ్డి మండల పంచాయతీ అధికారి(ఎంపీవో)గా బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా ఆయన తొలిసారిగా బాధ్యతలు చేపట్టారు. చిన్ననాటి నుండి కష్టపడి చదివిన రామకోటారెడ్డి ఉద్యోగం సాధించి తల్లాడ ప్రాంత ప్రజల మన్నలను పొందారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ అధికారులు, తోటి ఉద్యోగులు ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. తల్లాడ మండలానికి చెందిన యువకుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో ఉన్నతాధికారిగా బాధ్యతలు చేపట్టడం పట్ల తల్లిదండ్రులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి దంపతులు, ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణ వైద్యుల సేవలు ఎనలేనివి..

- గ్రామీణ వైద్యుల పై దాడులు తగవు...
- తెలంగాణ రాష్ట్ర ఆర్.ఎం.పి ల సంఘం అధ్యక్షులు సలీం..



**కల్లూరు నవంబర్ 07 ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో గ్రామీణ వైద్యుల పై దాడులు ఆరోపణలు తగువని కల్లూరు మండలం అధ్యక్షులు మత్తి గోపాల్ అధ్యక్షతన జరిగిన ప్రథమ మహాసభలో నిరంతరం ప్రజల మధ్యన జీవిస్తూ ప్రజల ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ సేవలు అందించే ఏకైక వైద్యుడు ఆర్ఎంపి అని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ ల సంఘం అధ్యక్షుడు సలీం అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీలో జరిగిన సేవా సంఘం ప్రథమ మండల సభలో ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామీణ వైద్యులపై దాడులు ఆపండి నిత్యం ప్రజలలో ఉండి ప్రజలకు రాత్రనకా పగలనకా ఎండనక వాననక పేద ప్రజలకు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో ప్రథమ చికిత్స నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిస్వార్థ మైన సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనివని తెలిపారు. పట్టణాల్లో ప్రవేట్ హాస్పిటల్స్ కు ప్రజలకు అనుసంధానంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆర్ఎంపీల యొక్క తోడ్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ధరిశెట్టి లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల లాలేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజబోయిన ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు రొంటే రామలింగం, జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి సత్యనారాయణ, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు మరీదు పుల్లారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుప్పతీ ఆదినారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేశవపట్నం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రచార కార్యదర్శి బెల్లంకొండ చిన్న భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద రాము జిల్లా కోశాధికారి గన్నవరపు రాజా చారి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు వితరణ చేసిన బలుసు పాటి మాణిక్యరావు పృధ్వి

- అభినందించిన అంగన్వాడి సూపర్వైజర్ సరిత



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం లోని బనిగండ్లపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ నందు గల అంగన్వాడీ కేంద్రంలో కీర్తిశేషులు మాజీ ఎంపీటీసీ బలుసు పాటి ఆశీర్వాదం జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు బలుసుపాటి మాణిక్యరావు, మనుమడు బలుసు పాటి పృధ్వి సుమారు 3000 రూపాయలు విలువ చేసే కుర్చీలను అంగన్వాడి కేంద్రంలో వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్ద మనసుతో మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు బలుసుపాటి ఆశీర్వాదం జ్ఞాపకార్థంగా అంగన్వాడి సెంటర్ కుర్చీలు వితరణ చేసి చిన్న పిల్లలకు సాయం చేసిన కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నంద్రు మేరీ జ్యోతి ఆయా నంద్రు కుమారి తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఐసీలో సత్తాచాటిన బాలభారతి విద్యార్థులు..



**తల్లాడ, నవంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** భారతదేశవ్యాప్తంగా జరిగిన రీడ్ ఇండియా సెలబ్రేషన్ లో బాలభారతి విద్యాలయం విద్యార్థులు 8 మంది అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా సుమారు 20 రాష్ట్రాల నుండి లక్ష మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా 91 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారు .అందులో తెలంగాణ నుండి 15 మంది విద్యార్థులు ఎంపిక కాగా, వారిలో బాలభారతి విద్యార్థిని విద్యార్థులు 8 మంది ఉండడం గమనార్హం. ఇది పోటీ కాదు కానీ పిల్లల్ని చదివించడంలో జిజ్ఞాసను పెంపొందించే ఒక గొప్ప వేదిక. రీడ్ ఇండియా సెలబ్రేషన్స్ వ్యవస్థాపకులు రఘురాం అనంతోజ్ పిల్లల్లో పఠనాసక్తి పెంచి ,నాలెడ్జ్ సొసైటీ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛందంగా గత పది సంవత్సరాల నుంచి దేశవ్యాప్తంగా ఆన్లైన్లో ఈ ప్రోగ్రాం మూడు కేటగిరీలలో నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఉజ్వల, వైష్ణవి, జవేరియా, శైలజ, సమీహా నాహిద్, హితేష్, వేదర్యన్, ప్రణవి లను మండల విద్యాశాఖ అధికారి ఎన్ .దామోదర్ ప్రసాద్, విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి .ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి .శ్రావణి, ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు ,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆలయాలకు కుర్చీలు వితరణ చేసిన మధుబాబు

- 300 కుర్చీలు వితరణ





**సత్తుపల్లి నవంబర్ 7 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన,అభివృద్ధి ప్రదాత అయిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం గ్రామంలో గల మసీదులు, ఏసుక్రీస్తు ఆలయాలు, హిందూ దేవాలయాలకు, సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయానికి సుమారు 300 కుర్చీలను వితరణగా శుక్రవారం అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే వృద్ధులకు, దివ్యాంగులకు, బాలింతలకు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతోటి ప్రతి ఒక్కరూ సంతోషంగా దేవుని దర్శనం కోసం జరగాలన్న ఉద్దేశంతోటి కుర్చీలను అంగీ చేశానని అన్నారు. ఈ విధంగా కుర్చీలందు చేయడం పట్ల ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు,జల్లిపల్లి వాసుదేవరావు,చిన్ని వెంకటేశ్వరరావు,మానికల రామ్మూర్తి,ఓరుగంటి వీరయ్య,నాగం కృష్ణ మూర్తి, కోటమర్తి జవహర్లాల్,ఎస్కే సుభాని,మధుబాబు యూత్ సభ్యులు ఉన్నారు.

## ఎర్రుపాలెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'వందే మాతరం గేయాలాపన





**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి**: తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలమేరకు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా మారిన వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏఎస్ఐ కొత్తపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వందేమాతర సామూహిక గీతాలాపన చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ బకించంద్ర చటర్జీ రచించిన ఈ గేయం భారతదేశ అహింస స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యమైన నినాదంగా మారిందని స్వాతంత్రానంతరం భారతదేశ జాతీయగీతం గా స్వీకరించబడిందని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హనుమంతరావు కానిస్టేబుల్ నరేష్ రాజు మహిళా కానిస్టేబుల్ మౌనిక హోంగార్డ్ రామకృష్ణారెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టాల కొలిమిలో పంచాయతీ కార్యదర్శులు

**పంచాయతీలో డబ్బులు లేకున్నా అప్పు చేసి పాలన నెట్టుకొస్తున్న వైనం.**




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**: ఎర్రుపాలెం మండలం లో పనిచేస్తున్న గ్రామ కార్యదర్శులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమయానికి నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామ పంచాయతీల పాలన గాడి తప్పుతోంది. సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి పల్లె పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఖాతాల్లో డబ్బు ల్లేక పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. నిధులు సకాలంలో రాకపోవడంతో ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోంది. మరోవైపు నిధుల గండం అభివృద్ధికి ఆటంకంగా మారింది. విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సకాలంలో నిధులు రాక కార్యదర్శుల ఇబ్బందులు గ్రామంలో ఏ పని కావాలన్నా సర్పంచులు వారే ముందుగా ఖర్చు చేసి తర్వాత బిల్లులు డ్రా చేసుకునేవారు. సర్పంచుల తర్వాత భారం పంచాయతీ కార్య దర్శులపై పడింది. మండలం లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సొంతంగా రూ. లక్షలలో ఖర్చు చేశారు. మరికొందరు వారి వేతనాలు విడుదల కాగానే అందులో నుంచి వెచ్చిస్తు న్నారు, ట్రాక్టర్ నిర్వహణ, డీజిల్ ఖర్చులు, నీటి కోసం మోటార్లు వంటి పనులకు కార్య దర్శులే సొంతంగా ఖర్చు చేశారు. ఈ విషయం ఉన్నతాధి, కారులకు కూడా తెలుసు, ఖాతాల్లో డబ్బులు లేకున్నా పాలనను ముందుకు నెట్టుకొస్తున్న నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయడం తో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పట్టింపులేని ప్రత్యేకాధికారులు.

పాలకవర్గాల పదవీకాలం పూర్తయ్యాయని తర్వాత గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. వీరు అప్పటికే వారి పనులు, బాధ్యతలో తీరిక లేకుండా. ఉంటున్నారు. ఇలాంటి సందర్భంలో వారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు పంచాయతీల పాలనను పెద్దగా పట్టించుకోవడం లేదు. గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నుంచి నిధులు విడుదల అవుతాయి. జనాభా నిష్పత్తి ప్రకారం ఆయా గ్రామాలకు విడుదల చేస్తారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏడాదికి నాలుగుసార్లు పంచాయతీలకు అందజేస్తున్నారు. ఇక రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. నిధులు సక్రమంగా రాకపోవడం తో అప్పటి పంచాయతీ పాలకవర్గాలే సొంతంగా జేబు నుంచి ఖర్చు చేశారు. అప్పట్లో కొందరు సర్పంచులు అప్పులు కూడా చేశారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీల నిర్వహణకు సాధారణ నిధుల నుండి ఖర్చు చేయాల్సి వస్తున్నా చాలా గ్రామాల్లో ఇవి సరిపోక కార్మికులకు వేతనాలే ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి.

### గ్రామ కార్యదర్శులపై భారం.

సర్పంచులు, పాలకవర్గాల బాధ్యతలు ముగిసి ఏడాది గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడంతో, గ్రామంలోని పని భారం పంచాయతీ కార్యదర్శులపై పడింది. మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సొంతంగా రూ. లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఖాతాల్లో డబ్బులు లేకున్నా పాలనను ముందుకు నెట్టుకొస్తున్న నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయడంతో ఆర్థిక భారం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. కొసమెరుపు కొంతమంది కార్యదర్శులు ఇంట్లో బంగారం తాకట్టు పెట్టి గ్రామపంచాయతీలను నడిపిస్తున్నారు

# మరమ్మతుల పేరిట విద్యుత్ సరఫరా నిలిపివేత

- **నెలలో 10రోజులకు పైగా అప్రకటిత కోతలు**
- **ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులు**
- **విద్యుత్‌శాఖ అధికారుల తీరుపైవినియోగదారుల మండిపాటు**



**పాలేరు ఆర్సీ నవంబర్ 07 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో నెలలో 10రోజులకు పైగా జిల్లాలో మరమ్మతుల పేర రెండు నుంచి నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా విద్యుత్‌శాఖ అధికారులు నిలిపివేస్తున్నారు. ఉదయం 7నుంచి 9గంటల వరకు, మరోసారి 11గంటల వరకు, సాయంత్రం 3నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ముఖ్యంగా ఉద్యోగస్తులు, గృహిణులు ఇబ్బందులు పడుతున్నారు. గత అక్టోబర్ లో 10రోజుల పాటు ఉదయం 7నుంచి 10గంటల వరకు,11 నుంచి 12గంటల వరకు, 3 నుంచి 5 గంటల వరకు మరమ్మతుల పేరిట విద్యుత్ సరఫరా నిలిపివేశారు. శుక్రవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మరమ్మతుల పేరుతో అప్రకటిత కోతలు విద్యుత్‌శాఖ అధికారులు విధిస్తున్నారు.ఒక్కో ప్రాంతంలో ఒకసారి అలా రోజులో రెండు ప్రాంతాల్లో రెండు సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది. విద్యుత్ కోతలు భరించలేక ప్రజలు ఇన్వర్టర్లు కొనుగోలు చేసి ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విధిస్తున్న అప్రకటిత కోతల కారణంగా చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు, మోటర్ వైండింగ్ వారు, పిండి గిర్నీలు, హోటళ్ల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలకు, చిరువ్యాపారులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ఎక్కువ కోతలు లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మరమ్మతులు చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మధిర రూరల్ సర్కిల్ కార్యాలయంలో సిఐ మధు ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన




**మధిర ప్రజా జ్యోతి** మధిర రూరల్ సర్కిల్ కార్యాలయంలో వందేమాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భం గా ఉదయం 10 గంటలకు రూరల్ సిఐ మధు ఆధ్వర్యంలో సామూహిక వందే మాతర గీతాలాపన చేశారు. ఈ సంధర్భముగా సీఐ మధు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సమయం లో భారతీయులను ఏకధాటిపై తేవటం లో ఈ గీతం ఎంతో ముఖ్య పాత్ర వహించినది అని మాతృభూమిని కీర్తిస్తూ సాగే ఈ గేయాన్ని ప్రముఖ గేయరచయిత బంకిం చంద్ర చటర్జీ నవంబర్7, 1875న రాశారు అని తెలిపారు భారతదేశ స్వాతంత్రానంతరం ఇది జాతీయ గేయంగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు కానిస్టేబుల్ సాంబశివరావు హోంగార్డు షేక్ రవి తదితరులు పాల్గొన్నారు

## 15వ బెటాలియన్ లో ఘనంగా వందేమాతరం గీతాలాపన

**సత్తుపల్లి నవంబర్07(ప్రజా జ్యోతి)** మండల పరిధి లోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు పటాలము నందు వందేమాతర గీతాలపన కార్యక్రమము ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు కమాండెంట్ ఏ.అంజయ్య పాల్గొని జాతీయ గీతం రచించి నేటికీ 150 ఏళ్ళు పుర్తవుతున్న సంధర్భముగా, కేంద్ర ప్రభుత్వపు ఆదేశాల మేరకు జాతీయ గీతాన్ని అందరూ ఆలపించారు. అనంతరం ముఖ్య అతిధి మాట్లాడుతూ వందేమాతర గీతం భారత జాతీయ గీతంగా మాత్రమే కాకుండా, స్వతంత్ర ఉద్యమలో ఒక నినాదంగా మరియు స్ఫూర్తి కి ఛిహనంగా కూడా ఉపయోగపదిందని అన్నారు. ఈ కార్యక్రమానికి పటలపు సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా , రంగారెడ్డి, ఆర్ ఐ లు, ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

